**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.06.07-2018.**

# స్థలవివాదం కేసులో ఎనిమిది మందికి జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెంబు.361/2014 సెక్షన్ 290, 324, 326 మరియు 362/2014 290, 324 రెడ్ విత్ 34 ఐ.పి.సి.** కేసులలో నిందితులైన విజయవాడ, రాయనపాడుకు చెందిన 1) కాటమనేని పెద్ది రాజు(56), 2) కాటమనేని నాగరాజు(29), 3) కాటమనేని శివ కుమారి(49), 4) ముప్పవరపు నాగమణి(33), 5) ముప్పవరపు రజనీ(31), 6) ఉయ్యూరు గ్రామం, కాటూరుకు చెందిన సింగవరపు యల్లమ్మ(34) మరియు విజయవాడ, రాయనపాడుకు చెందిన 7) చుండూరి విజయలక్ష్మి(42), 8) చుండూరి భార్గవి(26)కు ది.06.07.2018న ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున మొదటి ఆరుగురు నిందితులకు ఒక్కొక్కరికి రూ.2,000/-లు మరియు మిగిలిన ఇద్దరికి రూ.1,000/- చొప్పున జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, రాయణపాడుకు చెందిన పై ఎనిమిదిమంది వారి అత్త మామలు చనిపోగా వచ్చినటువంటి రెండు ఎకరముల భూమి విషయంలో ఇరువురు కుటుంబాల మధ్య వివాదం నడుస్తుండగా ది.30.06.2014వ తేది సాయంత్రం 5 గంటల సమయంలో ఇరువురు కుటుంబ సభ్యులు ఒకరికొకరు గొడవపడి కర్రలతో దాడి చేసుకోనగా ఇరువురికి గాయాలు అవ్వడంతో ఇరువురు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ శ్రీ.టి.గణేష్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా జరిగిన ఘర్షణపై ఇరువురు ఇబ్రహీపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. పై నిందితులకు ది.06.07.2018న ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున మొదటి ఆరుగురు నిందితులకు ఒక్కొక్కరికి రూ.2,000/-లు మరియు మిగిలిన ఇద్దరికి రూ.1,000/- చొప్పున జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---